# బాలల్లో రచనా నైపుణ్యాన్ని పెంచాలి

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: బాలల్లో రచనా నైపుణ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రెస్ అకాడమీ అధ్యక్షుడు అల్లం నారాయణ అన్నారు. శనివారం రాత్రి హిమాయత్‌నగర్‌లోని ఒక స్కూలులో బాలసాహిత్యంపై నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. బాలల్లో ఊహాశక్తిని పెంపొందించడంలో కుటుంబంతో పాటు విద్యాలయాలు అందించే ప్రోత్సాహం కీలకమైనదని చెప్పారు. బాల్యాన్ని అద్భుతంగా మలచాలంటే, అందుకు తగ్గ సాహిత్యం వెలువడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రచయిత నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ, సృజనాత్మకతతో వెలువరించే సాహిత్యంతో బాలల్లో ఆసక్తి పెంచవచ్చని పేర్కొన్నారు. రచయిత దేవేందర్, పద్మిని రంగరాజన్, ఎం.వేదకుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రెస్ అకాడమీ అధ్యక్షుడు అల్లం నారాయణ

09.12.2018 - Eenadu - Dist. Page 13